రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలి : ఎమ్మెల్యే

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

పాలకుర్తి, జనవరి 29: రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో జిల్లా రోడ్డు రవాణాధికారి శ్రీనివాస్‌గౌడ్, సీఐ గట్ల మహేందర్‌రెడ్డితో కలిసి రోడ్డు ప్రమాదాల నివారణపై వాల్‌పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. యశస్వినీ రెడ్డి మాట్లాడుతూ అతి వేగం ప్రమాదకరమన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. వాహనదారులు లైసెన్స్, ఇన్సూరెన్సు కలిగి ఉండాలన్నారు. ఆటోడ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను తరలించొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు దూలం పవన్‌కుమార్, సృజన్‌కుమార్, చింతరాజు, ఎంఈవో పోతుగంటి నర్సయ్య, రాపాక విజయ్ పాల్గొన్నారు.

వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాలి : సీఐ

చిల్పూరు, జనవరి 29 : వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని జనగామ రూలర్ సీఐ ఎడవల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాజవరం కేజీబీవీ పాఠశాలలో గురువారం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సదస్సులో సీఐ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. అతివేగంతో ప్రయాణం చేస్తే ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్, ఉపాధ్యాయులు సోని, కానిస్టేబుల్స్ ఇంద్రాచారి, మహేందర్ పాల్గొన్నారు.

4న సీపీఐ బహిరంగసభకు తరలిరావాలి

రఘునాథపల్లి, జనవరి 29 : భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా వచ్చే నెల 4న జనగామలో నిర్వహించే బహిరంగ సభకు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో తూడి రేణుకాబాబు నేతృత్వంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఆది సాయన్న మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ప్రెస్టన్ గ్రౌండ్ నుంచి నెహ్రూ పార్క్ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే పోరాటాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కావటి యాదగిరి, నాయకులు గందె వెంకటేశ్వర్లు, జనిగల అంజయ్య, ముప్పిడి ఎల్లయ్య, తుడి శ్రీనివాస్, బాల్నె ఉదయ్, చాట్ల లక్ష్మి నర్సు, చిట్యాల ఉప్పలయ్య, పసుల దానియేలు, బాల్నె చరణ్, సురుగు రమేశ్, నగేశ్, దైదా డానియల్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి బీఆర్ఎస్ శ్రేణుల పరామర్శ

గోవర్ధన్‌కు నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దేవరుప్పుల, జనవరి 29: మండలంలోని సీతారాం పురం గ్రామానికి చెందిన బీఅర్ఎస్ యూత్ నాయకుడు అనంతుల శివ తండ్రి అనంతుల గోవర్ధన్ (57) గుండె పోటుతో మృతి చెందా రు. సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశ్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవితో పాటు పలువురు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. గోవర్ధన్ మృతదేహంపై పుష్పగుచ్చం ఉంచి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బస్వ వెంకన్న, కార్యదర్శి ఆవుల వీరన్న, కడవెండి గ్రామ అధ్యక్షుడు తాటిపల్లి మహేశ్, తొలుపునూరి గోవర్ధన్, మహ్మద్ యాఖుబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో పెరగనున్న స్నేహభావం

నర్మెట, జనవరి 29: క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ నాయక్ అన్నారు. సేవాలాల్ సేన ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడోత్సవాల ముగింపు మంగళవారం రాత్రి జరిగింది. కబడ్డీ పోటీల్లో మొదటి బహుమతి సేవాలాల్ సేన రూ.12 వేలతో పాటు షీల్డు, రెండో బహుమతి చాగల్ టీమ్‌కు రూ.10వేలతో పాటు షీల్డును అందించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు అంగోత్ రాంబాబునాయక్, బీఆర్ఎస్ నర్మెట, తరిగొప్పుల మండల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి, సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి దరావత్ రమేశ్, లక్ష్మీనారాయణనాయక్, కంతి రాజలింగం, లకావత్ కిరణ్‌నాయక్, పరీదుల లింగరాజు, సృజన్‌నాయక్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, PEMBARLA RAVI S/o CHERALU, Age: 38, Occu : AGRICULTURE, R/O., H.NO. 2-36, Village : KOLANPALLY, MNDL : RAYAPARTHI, DIST ; WARANGAL , STATE : TELANGANA. Changed my son name from PENBARLA HOMNNATH TO PEMBARLA ABHIRAM for all purposes.

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

వినతిపత్రం ఇస్తున్న నాయకులు

నిబంధనలు పాటించని స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 29 : ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఇన్‌చార్జి ఎంఈవోకు ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ యూనస్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జానీ అధికారులను కోరారు. ఈ మేరకు బుధవారం వారు విద్యాశాఖ అధికారులకు వినతి పత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ డివిజన్ కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ యాజమాన్యం కనీస విద్యార్హత లేని వారితో బోధన చేయిస్తున్నదన్నారు. పాఠశాలకు ఫైర్ సేఫ్టీ లేదన్నారు. విద్యార్థుల నుంచి వేలాది రూపాయలను ఫీజులుగా వసూలు చేస్తూ నిబంధనలు పాటించడం లేదన్నా రు. ఈ కార్యక్రమంలో నాయకులు, నీల మహేశ్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ జేయూ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

జనగామ చౌరస్తా, జనవరి 29 : తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టీఎస్ జేయూ) జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. బుధవారం పట్టణంలోని ఎస్ఎస్ఎన్ గార్డెన్స్‌లో టీఎస్ జేయూ రాష్ట్ర అధ్యక్షుడు నారగోని పురుషోత్తం గౌడ్, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ సమక్షంలో ఎన్నిక నిర్వహించారు. జిల్లా గౌరవాధ్యక్షుడిగా మాధంశెట్టి శివ కుమార్, గౌరవ సలహాదారుడిగా చీల కిరణ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడిగా ఉప్పలంచి నరేందర్, ప్రధాన కార్యదర్శిగా బొమ్మగాని శ్రీకాంత్ గౌడ్, కోశాధికారిగా కొన్నె ఉపేందర్, ఉపాధ్యక్షులుగా గంగిశెట్టి మహేశ్ కుమార్, గుడికందుల కృష్ణ, చిటుకుల ఆంజనేయులు, వల్లాల మధు, సహాయ కార్యదర్శులుగా జీ ప్రవీణ్ కుమార్, పీ రాజు, పన్నీరు గోవర్ధన్‌ను ఎన్నుకున్నారు.

సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలి

కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, జనవరి 29 : ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. 'కలాం స్ఫూర్తి యాత్ర' పేరిట చేపట్టిన 'ఫ్లో బస్సు' (ఫ్యూచరిస్టికల్ ల్యాబ్ ఆన్ వీల్స్) బుధవారం జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల/కళాశాలకు చేరుకుంది. ఈ నేపథ్యంలో ఫ్లో బస్‌లో సాంకేతిక రంగానికి సంబంధించిన వీఆర్ జోన్, వెథర్ స్టేషన్, రోబోటిక్స్ జోన్, మేకర్ స్పేస్, ఏఆర్ జోన్, ఐఓటీ జోన్, 3డీ ప్రింటింగ్ జోన్, ప్రోగ్రామింగ్ జోన్, ఏరోస్పేస్, ఏఐ వంటి 16 రకాల ఇన్నోవేషన్స్‌ను కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ భారతరత్న, దివంగత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తితో యువ సైంటిస్ట్ బృందం జిల్లాల పర్యటన చేపట్టడం అభినందనీయమని తెలిపారు. శాస్త్ర, సాంకేతిక రంగాలపై విద్యార్థుల్లో ఆసక్తి, అభిరుచి పెంపొందించడానికి ఈ ఫ్లో బస్ యాత్ర ఉపయోగపడుతుందన్నారు. పాఠ్య పుస్తకాల్లో లేని అనేక అంశాలను ఫ్లో బస్‌లో ప్రాక్టికల్‌గా చూసి నేర్చుకునే అవకాశం గ్రామీణ స్థాయి విద్యార్థుల వరకు ఈ సాంకేతిక అవగాహన కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. అనంతరం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మెనూ, కిచెన్, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్, టాయిలెట్స్‌ను కలెక్టర్ రిజ్వాన్‌బాషా పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీవో, ప్రిన్సిపాల్ పీ శ్రీనివాస్‌రావు, డీపీఆర్వో పల్లవి, వైస్ ప్రిన్సిపాల్ నర్సింహులు గౌడ్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రవీందర్, ఆర్ట్ టీచర్ కొమ్ము వేణుమాధవరావు, లైబ్రేరియన్ రూప్లా, పీడీ కిషన్, పీఈటీ వేణు, ఫ్లో బస్ బృందం శ్రీజ సోగల, అర్చన నాగపురి, ఎన్ అజయ్ రెడ్డి, దిలీప్ కుమార్, సాయి సుబ్రహ్మణ్యం, రోహిత్ జలగం పాల్గొన్నారు.

పకడ్బందీగా పంచాయతీ ఎన్నికలు : కలెక్టర్

గ్రామ పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్, నోడల్ అధికారులతో కలిసి పంచాయతీ ఎన్నికలపై ఆయన సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా నోడల్ అధికారులు విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం జారీ చేసిన హ్యాండ్ బుక్‌ను ప్రతిఒక్కరూ చదివి అవగాహన పెంచుకోవాలని సూచించారు. అనంతరం ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ప్రజాపాలన గ్రామ సభల్లో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారు.

కొనసాగుతున్న 'బడి బయటి పిల్లల సర్వే'

జనగామ చౌరస్తా, జనవరి 9 : బడి మానేసిన బాలబాలికలతో పాటు ఐదేళ్ల వయసున్న చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలనే ఉద్దేశంతో విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన 'బడి బయటి పిల్లల సర్వే' విజయవంతంగా కొనసాగుతున్నదని జిల్లా అకాడమిక్ అండ్ మానిటరింగ్ అధికారి (ఏఎంవో) బొమ్మనబోయిన శ్రీనివాస్ బుధవారం తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు ఎలిమెంటరీ స్థాయి విద్యార్థులు 129 మంది, సెకండరీ స్థాయి పిల్లలు 81 మందిని గుర్తించినట్లు వెల్లడించారు. 35 స్కూల్ కాంప్లెక్స్ క్లస్టర్లలో 41 మంది సీఆర్పీలు సర్వే చేస్తుండగా, 35 మంది కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, 12 మంది ఎంఈవోలు 'బడి బయటి పిల్లల సర్వే'పై పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రోత్సాహం అందించాలి

విద్యార్థులకు టైబెల్ట్, క్రీడాసామగ్రి ఇస్తున్న దాతలు

దేవరుప్పుల, జనవరి 29: గ్రామీణ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులను ప్రోత్సహిస్తే వారు మరింతగా చదువులో రాణిస్తారని శంకరాచార్య సేవాసమితి నిర్వాహకులు బెహర రవికాంత్ అన్నారు. మండలంలోని మాధాపురం ప్రాథమిక పాఠశాలలో బుధవారం హెచ్‌ఎం నల్ల లలిత అధ్యక్షతన జరిగిన సమావేశంలో శంకరాచార్య సేవాసమితి బాధ్యులు విద్యార్థులకు టై, బెల్ట్, ఐడెంటిటీ కార్డులను అందజేశారు. గ్రామానికి చెందిన గుర్రం సబిత–నాగరాజు దంపతులు క్రీడాసామగ్రిని పాఠశాలకు అందించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత గల ఉపాధ్యాయులులంటారని తెలిపారు. ఉచిత విద్య అందుతున్నా కేవలం పేద విద్యార్థులే ప్రభుత్వం పాఠశాలల్లో చదువుతున్నారని తెలిపారు. వీరికి అందరూ చేయూతనివ్వాలని రవికాంత్ కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్‌పర్సన్ శ్యామల, ఉపాధ్యాయులు సుర్జీత్, జీవన్, అంగన్‌వాడీ టీచర్లు విజయ, రజిత పాల్గొన్నారు.

సొంత డబ్బులతో ఆడబిడ్డకు గ్రామకార్యదర్శి చేయూత

సుకన్య సమృద్ధి పథకంలో సాయం

మనోహరస్వామిని సత్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, స్థానికులు

జనగామ రూరల్, జనవరి 29 : చిన్న ఉద్యోగం చేస్తున్నా సామాజిక సేవే లక్ష్యంగా ఆడబిడ్డకు గ్రామ కార్యదర్శి తనవంతు సాయం అందిస్తూ ప్రజల మన్ననలు పొందారు. ఆయనే పంచాయతీ కార్యదర్శి దోర్నాల మనోహరస్వామి. వివరాల్లోకి వెళ్తే.. రఘునాథపల్లి మండలం కోమల్లకు చెందిన దోర్నాల మనోహరస్వామికి ముగ్గురు కుమారులు. 2015లో జనగామ మండలం మరిగడి పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. నాడు గ్రామానికి చెందిన చామకూర వెంకటరమణ–సుజాత దంపతులకు ముగ్గురు ఆడపిల్లలు. వీరు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుండడంతో గమనించిన మనోహరస్వామి వారికి తనవంతు సాయం చేయాలనే భావించారు. నాడు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సుకన్య సమృద్ధి యోజన పథకంలో 14 ఏళ్ల కూతురు పేరున నెలకు రూ.వెయ్యి చొప్పున బ్యాంకులో డిపాజిట్ చేశాడు. నాటి ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్ వాకాటి కరుణ చేతుల మీదుగా బాండును తల్లిదండ్రులకు అందజేశాడు.14 ఏళ్లకుగాను రూ.1.68 లక్షలు డిపాజిట్ చేయడంతో ఆడబిడ్డకు 21 ఏళ్లు నిండాక పెళ్లికి రూ. 5.54 లక్షలు బ్యాంకు ద్వారా 21 సంవత్సరాల వరకు చెల్లించనున్నారు. దీంతో మనోహరస్వామికి పలువురు అభినందనలు తెలిపారు. ఈనెల 31న మనోహరస్వామి ఉద్యోగ విరమణ చేస్తుండడంతో బాలిక కుటుంబ సభ్యులకు చెక్కును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందిస్తానని మనోహరస్వామి తెలిపారు.

మనోహరస్వామి సేవలు మరువలేనివి

నిత్యం గ్రామ ప్రజల శ్రేయస్సుకోసం కృషి చేస్తున్న పంచాయతీ కార్యదర్శి మనోహరస్వామి సేవలు మరువలేనివని మాజీ సర్పంచ్ బొల్లం శారద అన్నారు. ఈనెల 31న మనోహరస్వామి ఉద్యోగ విరమణ చేయనున్న నేపథ్యంలో బుధవారం సత్కరించారు. శారద మాట్లాడుతూ గ్రామ అభివృద్ధితోపాటు సామాజిక సేవలో మనోహరస్వామి కృషిని ప్రతిఒక్కరూ గుర్తించుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హుస్సేన్, వైద్యాధికారి నమ్రత, మాజీ ఉప సర్పంచ్ గాదె అనిల్, కారోబార్ సిద్దులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

5వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ఆకుల శ్రీనివాస్

జనగామ చౌరస్తా, జనవరి 29 : జిల్లాలోని ఆరు బీసీ గురుకుల పాఠశాలల్లో 2025–26 విద్యా సంవత్సరంలో 5వ తరగతి ప్రవేశానికి అర్హులైన విద్యార్థులు ఫిబ్రవరి 1వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని మహాత్మా జ్యోతిబాపూలే (ఎంజేపీ) బీసీ గురుకుల పాఠశాల జిల్లా కన్వీనర్ ఆకుల శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యార్థులు తమ కులం, ఆదాయం, పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, కలర్ పాస్‌ఫొటోతో మీ–సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. జిల్లాలోని ఆరు బీసీ గురుకులాల్లో 5వ తరగతిలో ప్రవేశానికి 480 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఫిబ్రవరి 23న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎంపిక చేసిన కేంద్రాల్లో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

రక్షణ కిట్లపై గీత కార్మికులకు శిక్షణ

దేవరుప్పుల, జనవరి 29: తాటిచెట్టు ఎక్కినప్పుడు ప్రమాదవశాత్తు జారపడకుండా గీత కార్మికులకు ప్రభుత్వం రక్షణ కిట్లను ఉచితంగా అందజేస్తుందని బీసీ సంక్షేమ జిల్లా అధికారి రవీందర్ అన్నారు. మండలంలోని పెదమడూరులో బుధవారం గీత కార్మికులకు రక్షణ కిట్ల వినియోగంపై అవగాహన కల్పించారు. రవీందర్ మాట్లాడుతూ గీతకార్మిక వృత్తి ప్రమాదకరంగా ఉంటుందన్నారు. తరచూ ప్రమాదాలు జరుగుతుండడంతో అనేక మంది మృత్యువాతపడుతున్నారని తెలిపారు. ప్రమాదాల నివారణకు రక్షణ కిట్లను వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్లు బాల్నె వెంట కమల్లయ్య, కుర్ర ఉప్పలయ్య, వడ్లకొండ వెంకన్న, మొల్గూరి సంతోష్, బుషిగుంపుల సమ్మయ్య, బాల్దె కార్తీక్, ఆంజనేయులు, రాజన్న, గూడ రవీందర్, మూల వైకుంఠం పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పూర్వ విద్యార్థుల చేయూత

ఆర్థిక సాయం అందిస్తున్న పూర్వ విద్యార్థులు

రఘునాథపల్లి, జనవరి 29: చిన్ననాటి స్నేహితుడి భార్య ఇటీవల మృతి చెందడంతో అతడికి తోటి మిత్రులు, పూర్వ విద్యార్థులు చేయూతనందించారు. వివరాల్లోకి వెళ్తే.. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1996–97లో 10వ తరగతి చదువుకున్న సురుగు శ్రీనివాస్ భార్య సురుగు వరలక్ష్మి ఇటీవల మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న స్నేహితులు మృతురాలి కుటుంబాన్ని బుధవారం పరామర్శించి రూ.25 వేలు ఆర్థిక సాయం అందించారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండీ రంజాన్, శంకర్ రెడ్డి, వీరస్వామి, పెదగాని రాజు, నాగరాజు, వేణు, మల్లేశ్వర్‌రావు పాల్గొన్నారు.

కళ్లెంలో మృతుడి కుటుంబానికి సాయం

లింగాలఘనపురం : మండలంలోని కళ్లెం గ్రామానికి చెందిన కొత్తపల్లి కిరణ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో మృతుడి కుటుంబాన్ని బుధవారం స్నేహితులు మబ్బు కన్నయ్యతో కలిసి రూ.15 వేలు ఆర్థిక సాయంతోపాటు 50 కిలోల బియ్యం అందించారు.

ఠానూనాయక్ విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమి పూజ

పాలకుర్తిలో భూమి పూజ చేస్తున్న నాయకులు

పాలకుర్తి, జనవరి 29: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు జాటోత్ ఠానూనాయక్ విగ్రహావిష్కరణకు బుధవారం బంజార సంఘం నాయకులు మండల కేంద్రంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జీసీసీ మాజీ చైర్మన్ ధరావత్ మోహన్‌గాంధీ నాయక్, బానోత్ మహేందర్‌నాయక్ మాట్లాడుతూ ఠానూనాయక్ చరిత్ర భవిష్యత్ తరాలకు తెలియజేసేలా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ధరావత్ రాంసింగ్‌నాయక్, లకావత్ వెంకట్‌నాయక్, ధరావత్ మహేశ్‌నాయక్, బానోత్ నవీన్‌నాయక్, నాగరాజు నాయక్, యాకూబ్‌నాయక్, బానోత్ రమేశ్‌నాయక్, బోడ గోవర్ధన్, భూక్యా కిషన్ నాయక్, రాజుకుమార్, లకావత్ ప్రవీణ్‌నాయక్, భూక్యా సురేశ్, ధరావత్ సోమన్న, నరేశ్ నాయక్ పాల్గొన్నారు.

'జన జాతర' సీడీ ఆవిష్కరణ

జనగామ చౌరస్తా, జనవరి 29 : హైదరాబాద్‌లో ఫిబ్రవరి 7న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే 'లక్ష డప్పులు–వేల గొంతులు' మహా సాంస్కృతిక ప్రదర్శనకు మద్దతుగా జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ వైద్యుడు, దళిత నేత డాక్టర్ పగిడిపాటి సుధా సుగుణాకర్ రాజు దంపతుల సహకారంతో రూపొందించిన 'జన జాతర' పాటల సీడీని మంగళవారం రాత్రి ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ ఆవిష్కరించారు. అనంతరం సుధా సుగుణాకర్‌రాజు దంపతులను ఆయన అభినందించారు. వైద్యులు డాక్టర్ ఏ ఆదాం, డాక్టర్ సీహెచ్ రాజమౌళి, నాయకులు గండి నాగరాజు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాల కోసం ఈజీఎస్ సిబ్బంది ధర్నా

మండల కేంద్రాల్లో నల్లబ్యాడ్జీలతో నిరసన


స్టేషన్‌ఘన్‌పూర్, నర్మెటలో వినతిపత్రాలు అందిస్తున్న ఉపాధిహామీ సిబ్బంది

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 29 : ఉపాధిహామీ సిబ్బంది పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ ఈజీఎస్ ఉద్యోగులు మండల కేంద్రంలో బుధవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీడీవో విజయశ్రీకి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఏపీవో ప్రేమయ్య, సిబ్బంది మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన నాలుగు సంక్షేమ పథకాలను ఒకే సారి ప్రవేశపెట్టేందుకు నిర్వహించిన సర్వేలో నాలుగు నెలల నుంచి ఈజీఎస్ సిబ్బంది అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ పూర్తి చేశారని తెలిపారు. మూడు నెలల నుంచి వేతనాలు రాకపోవడంతో కుటుంబాలను పోషించుకోవడం ఇబ్బందిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు జాంబ, సునీత, కంప్యూటర్ ఆపరేటర్లు మీనాక్షి, రవి, ఫీల్డ్ అసిస్టెంట్లు కవిత, రవీందర్, మాధురి, అమీనా, కవిత, యాదగిరి, రాజయ్య, రవీందర్, విజయ తదితరులు పాల్గొన్నారు.

నర్మెటలో..

నర్మెట : ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులకు మూడు నెలల నుంచి వేతనాలు అందడం లేదని పేర్కొంటూ బుధవారం మండల కేంద్రంలో ఆందోళన నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టి ఎంపీడీవో అరవింద్‌కు వినతిపత్రం అందించారు. ఉద్యోగులు మాట్లాడుతూ మూడు నెలలుగా సీఆర్‌డీ నుంచి వేతనాలు విడుదల కాలేదన్నారు. జేఏసీ పిలుపు మేరకు నిరసన చేపట్టి వినతిపత్రం అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రమాదేవి, టీఏలు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

24న జఫర్‌గఢ్‌లో బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచి

జఫర్‌గఢ్, జనవరి 29 : ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మండల కేంద్రంలో బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. ఫిబ్రవరి 24న బ్రాంచిని ప్రారంభించేందుకు సంబంధిత అధికారులు అంగీకరించినట్లు ఆయన పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో పర్యటించిన శ్రీహరి బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచి ఏర్పాటుకు అవసరమైన భవనాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ సుమారు 35 ఏళ్ల తర్వాత మండల కేంద్రంలో మళ్లీ బ్యాంకు ప్రారంభం కాబోతుందన్నారు. పాత గ్రామ పంచాయతీ భవనాన్ని, మరో రెండు భవనాలను పరిశీలించామన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అమల్లోకి ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ : కలెక్టర్

జనగామ చౌరస్తా, జనవరి 29 : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వరంగల్–ఖమ్మం–నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ తక్షణమే అమల్లోకి వచ్చిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 'మాడల్ కోడ్ ఆఫ్ కండక్ట్' (ఎంసీసీ) మార్గదర్శకాలను ప్రజాప్రతినిధులు, అధికారులతో పాటు రాజకీయ పార్టీలు, ప్రతి ఒక్కరూ అనుసరించాలని పేర్కొన్నారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ జారీ చేస్తారని ఆయన తెలిపారు. 10వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించి, 11న స్క్రూటినీ, నామినేషన్ల ఉపసంహరణ చివరి తేది 13న ఉంటుందని పేర్కొన్నారు. పోలింగ్ ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు ఉంటుందన్నారు. ఓట్ల లెక్కింపు మార్చి 3వ తేదీన ఉంటుందని, మార్చి 8న ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని సూచించారు.

జీతాలు రాక సంచార పశువైద్యశాల ఉద్యోగుల పాట్లు

జనగామ చౌరస్తా, జనవరి 29 : జిల్లాలోని జనగామ, స్టేషన్ ఘన్‌పూర్, పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉన్న మూడు 1962 అంబులెన్స్‌ల ద్వారా సంచార పశువైద్యశాల సేవలందిస్తున్న 12 మంది డాక్టర్లు, ప్యారావెట్స్ (టెక్నీషియన్స్), హెల్పర్స్, డ్రైవర్లకు ఐదు నెలల నుంచి వేతనాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో సంచార పశువైద్యశాల డాక్టర్లు విజయ్‌కుమార్, శరత్, అపూర్వ మాట్లాడుతూ మూగ జీవాల పాలిట సంజీవనిగా 1962 అంబులెన్స్‌లో పనిచేస్తున్న తమకు వేతనాలు ఇవ్వడం లేదన్నారు. దీంతో పండుగల పూట పస్తులుండాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెద్ద మనసుతో వేతనాలను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

కేజీబీవీ చైర్మన్ శోభకు పుష్పగుచ్ఛం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కేజీబీవీ చైర్మన్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

లింగాలఘనపురం, జనవరి 29 : కాకతీయ గ్రామీణ వికాస్ బ్యాంకు(కేజీబీవీ) చైర్మన్ వై శోభను బుధవారం మండలంలోని బీఆర్ఎస్ నాయకులు బుధవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ మండల మాజీ అధ్యక్షుడు ఏదునూరి వీరన్న నల్లకుంటలోని ప్రధాన కార్యాలయంలో కలిసి మాట్లాడారు. కేజీబీవీని గ్రామీణ బ్యాంకుగా మార్చినందుకు అభినందనలు తెలిపారు. రజకులకు లాండ్రీ షాపుల ఏర్పాటుకు సహకారం అందించాలని కోరగా ఆమె సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపి రజక, సంతోశ్ , నరేశ్, కొలిపాక రాములు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయాలి

పాలకుర్తి, జనవరి 29: ప్రజాయుద్ధ నౌక గద్దర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ని తక్షణమే కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో నాయకులు గుమ్మడిరాజుల సాంబయ్య, ఫణికర మోహన్‌రాజు, చిలువేరు కృష్ణమూర్తి మాట్లాడారు. తెలంగాణ అస్థిత్వాన్ని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి గద్దర్ అన్నారు. గద్దర్‌కు పద్మశ్రీ అవార్డు ఇవ్వమని బండి సంజయ్ పేర్కొనడం క్షమించరానిదన్నారు. తక్షణమే ప్రజలకు ఆయన క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా చైర్మన్ నారగోని ఎల్లయ్య, భూమ రంగయ్య, సంగి వెంకన్న, దేవరాయ సాయిలు, నలమాస రమేశ్, కొనుకటి కళింగరాజు, జోగు పరశురాములు, బండిపెల్లి వెంకన్న, దౌపాటి రవి, గోనె మహేందర్‌రెడ్డి, సుధాకర్, బండిపెల్లి వెంకన్న పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు శివునిపల్లి హైస్కూల్ విద్యార్థి

మధుసూదన్

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 29 : మండలంలోని శివునిపల్లి జడ్పీ హైస్కూల్‌కు చెందిన విద్యార్థి గుగులోత్ మధుసూదన్ రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం కుసుమ రమేశ్, పీడీ కొండా రవి తెలిపారు. ఈ మేరకు బుధవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. 9వ తరగతి చదువుతున్న గుగులోత్ మధుసూదన్ గత నవంబర్‌లో వరంగల్‌లోని ఓసిటీలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి 68వ స్కూల్ గేమ్స్‌లో నైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మధుసూదన్‌ను ఉపాధ్యాయులు అభినందించారు.

పాఠశాలలో మాక్ పోలింగ్

పాఠశాలలో హెచ్ఎం రమేశ్, సోషల్ ఉపాధ్యాయురాలు కే కృష్ణవేణి, ఈ రమేశ్, రజినీ నేతృత్వంలో మాక్ పోలింగ్ నిర్వహించినట్లు హెచ్ఎం రమేశ్ తెలిపారు. ప్రజాస్వామ్య పద్ధతి ప్రక్రియపై అవగాహన కల్పించారు.

గానుగుపహాడ్‌లో ఆర్టీసీ బస్సులు ఆపాలని వినతి


వినతిపత్రం ఇస్తున్న విద్యార్థులు

జనగామ రూరల్, జనవరి 29 : మండలంలోని గానుగు పహాడ్ గ్రామంలో ఆర్టీసీ బస్సులు ఆపాలని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శానబోయిన మహిపాల్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. బుధవారం జనగామలోని డిపో అధికారులకు విద్యార్థులతో కలిపి వినతిపత్రం అందజేశారు. మహిపాల్ మాట్లాడుతూ గతంలో ఆపిన బస్సులు తాజాగా ఆపకపోవడంతో విద్యార్థులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇక్కడి నుంచి వెల్దండ, మద్దూరు, తరిగొప్పుల, హుస్నాబాద్ రూట్‌లో బస్సులు ఉన్నా ఆపకపోవడంతో వివిధ వర్గాల ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు.

పాఠశాలకు ఎల్ఈడీ టీవీ బహూకరణ

దేవరుప్పుల, జనవరి 29: మండలంలోని ధర్మాపురం శివారు బీఆర్ తండా ప్రాథమిక పాఠశాలకు లయన్స్‌క్లబ్ డైమండ్స్ జనగామ ఆధ్వర్యంలో ఎల్ఈడీ టీవీని బహూకరించారు. గ్రామానికి చెందిన వాసవీక్లబ్ సభ్యుల విజ్ఞప్తి మేరకు లయన్స్ డైమండ్ క్లబ్ పూర్వ అధ్యక్షుడు శ్రీనివాస్ తాత గట్టు వెంకటయ్య జ్ఞాపకార్థం వీటిని అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు తాటి జ్యోతి, గట్టు సోమనర్సయ్య, ఇరుకుల్ల శ్రీనివాస్–సంధ్య దంపతులు పాల్గొన్నారు